# మ్యాడ్‌రన్ మరదల్ పిల్లా!

ఒక మోడ్రన్ & మ్యాడ్ 'రన్' మరదల్ పిల్లుంది. చురుకు పాలు తాగి తాగి, ముద్దుగా - బొద్దుగా - వాజూగ్గా - తివేపేలా ఎదిగింది. దాచుకున్న వగరు - పొగరుతో ఎదురు చూస్తోంది ఆత్రంగా.

బావగారొచ్చారో రోజు. ఆ సమయానికి డాడీగారు కేంపులోనూ... మమ్మీగారు పొరుగూర్లో మ్యారేజ్ పార్టీలోనూ - మరదల్ పిల్లగారు ఒంటర్గా ఇంటీరియరింటిలోనూ...

"హల్లో బావా!... బావున్నావా?... ఈ మధ్య మా అక్క రోజా చికెన్ మేపుతోందా?... రేజలర్‌లా ఉన్నావు!... నిన్ను చూస్తుంటే... ఎందుకులే... మా అక్కని తలచుకుంటే జాలేస్తోంది..." ఇదీ మ్యాడ్రన్ మరదల్ పలకరింపు.

"తల్లీ... మరదల్ పిల్లీ... ఆకలేస్తోంది... కాస్తేదైనా కడుపులో పడేసి మాట్లాడు అన్నపూర్ణ ఉరఫ్ రెడీఫుడ్ ఫీడిని..." అన్నాడు బావ షర్ట్ విప్పుతూ.




"బావా... ఇంట్లో ఒకరికే ఫుడ్డుంది. నువ్వు తింటే నాకుండదు. నేను తింటే నీకుండదు. ఇద్దరికీ ఉండేలా వండాలంటే - ఇది టైంకాదు - రాత్రి పదికి ఏ ఆడదీ వంటింట్లోకి వెళ్ళదు - వెళ్ళరాదు. ఇది బావా సమస్య. అందుచేత - ఇద్దరికీ ఆకలి తీరేలా... నేను మళ్ళీ వండే పని పడకుండా ఉండేలా... ఆలోచించు బావా చక్కని ఐడియా ఇది మనిద్దరికీ పరీక్ష..."

ఆలోచించాడు బావ. ముక్కు మీద వేలేసుకోలేదు.

"మరదల్ పిల్లా! ఆ ఫుడ్ నువ్వే తినేయ్... ఆకలి తీరే ఉపాయమాలోచించాను... నాకా ఫుడ్డొద్దులే..." అన్నాడు బావ.

**— సుంకర భాస్కరరావు**

# నీళ్ళ గండం

ఎముకల గూడులాంటి ఆ శరీరంలో శక్తి చచ్చిపోయినా బ్రతుకు మీద ఆశ సన్నగిల్లినా - జీవంలేని ఆ కళ్ళు మృత్యువుకోసం ఎదురుచూస్తున్నా ఆ బిచ్చగాడికి ఏదో ఆశ. ప్రాణం పోయేవరకూ... ఆశ చావదంటారు ఇదేనేమో! బిచ్చగాడి చేతిలోని సత్తు గిన్నె అందరికీ వంగి వంగి నమస్కరిస్తోంది. ఫలితంగా నాలుగు డబ్బులు పడితే... గర్వంగా ఒక చూపు చూస్తోంది.

మనిషికి ఒకో రకం పిచ్చి వుంటుంది. అందరి పిచ్చీ ఒకేలా వుండదు. బిచ్చగాడికి కడుపు నిండకపోయినా-కట్టుకోడానికి గుడ్డల్లేకపోయినా-ఫర్వాలేదుగాని... సంపాదించిన డబ్బుల్తో రోజుకు ఒక్కసారయినా తన బ్రతుకు గురించి జ్యోతిషం చెప్పించుకోకపోతే... నిద్రపట్టదు అతనికి. పొట్టకోసం చెట్టు క్రింద జ్యోతిషం వృత్తి పట్టిన జ్యోతిష్కుడు దగ్గరకు ఎప్పటిలాగే వెళ్ళాడు బిచ్చగాడు.

ఏదో ఒకటి చెప్పి బిచ్చగాడ్ని సంతోషపెట్టడం ఆ జ్యోతిష్కుడికి అలవాటయిపోయింది. కానీ... ఆ రోజు బిచ్చగాడు సంతోషపడే వార్త చెప్పలేదు. బిచ్చగాడి మృత్యు గండం గురించి చెప్పాడు. "నీకు నీళ్ళ గండం వుంది... జాగ్రత్త" అని హెచ్చరించాడు జ్యోతిష్కుడు.

ఆ క్షణం నుంచీ బిచ్చగాడిలో ఆందోళన. చావుకోసం ఎదురు చూసే అతని మనసుకు 'నువ్వు చస్తావని' చెప్పేసరికి భయం, బ్రతకాలన్న ఆశ మొదలయ్యాయి. అప్పట్నుంచీ బిచ్చగాడు చాలా జాగ్రత్తలు వహించాడు. రోజూ కాలువలో దిగి శరీరాన్ని అరగంట కడుక్కునే అతను కాలువ దరిదాపులకు పోవడంలేదు. నూతి నీళ్ళు త్రాగి ఆకలిని జోకొట్టే అతను నూతి ముఖం చూడ్డం లేదు. ప్రతిక్షణం జ్యోతిష్కుడు చెప్పిన మాటే అతని మనసును పట్టి పీడిస్తోంది.

ఎండ మండిపోతోంది. బిచ్చగాడు డబ్బుల కోసం రోడ్డు మీద పడ్డాడు. బిచ్చగాడి శరీరం, మనసూ పూర్తిగా అలసిపోయాయి. నోరు పిడచకట్టిపోయింది. ఆ రోజు ఎందుకో పైసా కూడా పడలేదు గిన్నెలో. అతని గొంతు 'దాహం... దాహం' అంటూ తెగ గొడవ పెడుతోంది. హైదరాబాద్ మహానగరంలో మంచినీళ్ళు అంత తొందరగా దొరుకుతాయా? ఎవరయినా డబ్బులు వెయ్యడానికి ఒప్పుకుంటారుగాని - మంచి నీళ్ళు పొయ్యడానికి ఒప్పుకోరు.

మొదటిసారిగా దేశాన్ని తిట్టుకున్నాడు. దేశ నాయకులను తిట్టుకున్నాడు. దేవుడ్ని తిట్టుకున్నాడు. ఎండిన పెదవులు 'దాహం...దాహం' అంటూ ప్రతీ గుమ్మం ముందూ దీనంగా అర్థిస్తున్నాయి. అలా గంట పైన సాగింది ప్రయాణం. మరి ఆ కాళ్ళు కదలలేదు. ఆ పెదవులు మాట్లాడలేదు. ఆ మనసు 'దాహం' అని గొడవ వెయ్యలేదు. నడిరోడ్డున బిచ్చగాడి శరీరం శాశ్వత విశ్రాంతి తీసుకుంటోంది. ప్రాణం పరుగుదీసింది ఎక్కడయినా మంచినీళ్ళు దొరక్కపోతాయా అని.




అతని చేతిలోని సత్తుగిన్నె నవ్వుకుంది బిచ్చగాడ్ని చూసి. "జ్యోతిష్కుడు చెప్పింది నిజమే. నిజంగానే నీళ్ళ గండంవలనే బిచ్చగాడు చచ్చిపోయాడు. అతనికేం తెలుసు పాపం మంచి నీళ్ళ గండం అని" అనుకుంది సత్తుగిన్నె.

— పచ్చిగోళ్ళ సుధ

# గోఖలే చురక

గోపాలకృష్ణ గోఖలే మంచి హాస్యప్రియుడు! ఒకసారి ఆయన ఇంగ్లాండ్ వెళుతుండగా గోవిందరనడే ఆయన ఉత్తరీయం ఒహుమతిగా ఇచ్చారట! గోపాలకృష్ణకు ఉత్తరీయమంటే ఎంతో మక్కువ! అందుకని ఆ ఉత్తరీయాన్ని దాచిపెట్టే చాల ముఖ్యమైన సందర్భాలలో మాత్రమే దాన్ని ఉపయోగించేవారు, అయితే కొన్నాళ్ళ తర్వాత అది పూర్తిగా మురికిగా అయిపోయినాది. ఈ సంగతి గ్రహించిన గాంధీజీ "ఏమండీ! మీ ఉత్తరీయం ఒకసారి ఇస్తారా? అది ఉతికి ఇస్త్రీ చేసి తిరిగిస్తాను" అన్నాడు.

గాంధీజీ మాటలకు గోఖలే నవ్వుతు, నువ్వు మంచి లాయియవనుకున్నా - నువ్వు మంచి చాకలి వన్న సంగతి ఇంతవరకు తెలియలేదు అన్నాడు.




— తవుటు వెంకటనారాయణ